**తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం సంచాలకుల వారి కార్యాలయము**

**తెలంగాణ హైదరాబాదు**

**పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ (థియరీ) పరీక్షలు ఏప్రిల్/మే, 2017**

**<u>పత్రికా ప్రకటన</u>**

- తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ( ఓపెన్ స్కూల్ ) నిర్వహించు యస్.యస్.సి మరియు ఇంటర్మీడియట్ ప్రభుత్వ (థియరీ) పరీక్షలు ఏప్రిల్/మే,2017 తేది . **17.05.2017** నుండి **05.05.2017** వరకు ఉదయం 8.30 ని॥ల నుండి 11.30 ని॥ల వరకు జరుగును. యస్.యస్.సి **229** పరీక్షా కేంద్రాలలో **56134** అభ్యాసకులు, ఇంటర్మీడియట్ **176** పరీక్షా కేంద్రాలలో **47867** అభ్యాసకులు పరీక్షలు వ్రాసెదరు. అన్ని జిల్లా ప్రధాన కేంద్రాలు మరియు రెవెన్యూ డివిజన్ ప్రధాన కేంద్రాలలో మాత్రమే యస్.యస్.సి మరియు ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రములనుఏర్పాటు చేయడం జరిగినది. అభ్యాసకులను పరీక్షా కేంద్రములకు జంబ్లింగ్ పద్ధతిలో కేటాయించడమైనది. అంగవైకల్యమున్న అభ్యాసకులకు మినహాయింపు ఇవ్వడమైనది.

- అభ్యాసకుల యొక్క అన్ని హాల్ టికెట్లను, ప్రింటెడ్ నామినల్‌రోల్స్‌తో బాటు సంబంధిత పాఠశాలలకు/కళాశాలలకు పంపడం జరిగింది. కావున అభ్యాసకులందరు తమ తమ హాల్ టికెట్లను సంబంధిత ప్రధానోపాధ్యాయుల నుండి తప్పకుండా తీసుకోవాలసినదిగా కోరడమైనది.

- పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయబడినవి. పరీక్షల నిర్వహణకు నియమింపబడిన యావత్తు సిబ్బందికి ప్రభుత్వము జారీ చేసిన యాక్ట్ 25 ఆఫ్ 1997 అనువర్తింపబడును. విధుల నిర్వహణలో నిర్లక్ష్యము, ఉదాసీనత, ఇతర తప్పిదములకు క్రమశిక్షణ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

- అభ్యాసకులకు సరిపడినన్ని ఆన్సర్ బుక్‌లెట్స్‌ను పరీక్షా కేంద్రాలకు పంపడం జరిగినది.

- అభ్యాసకుల హాల్ టికెట్లను తెలంగాణ ఓపెన్ స్కూల్ website:www.telanganaopenschool.org లో పొందుపరచడము జరిగినది. హాల్ టికెట్లు అందని అభ్యాసకులు website:www.telanganaopenschool.org లో నుండి డౌన్‌లోడ్ చేసుకొని పరీక్ష వ్రాయుటకు అనుమతింపబడుదురు.

- ➢ అన్ని పరీక్షా కేంద్రాలలో ముందు జాగ్రత్త చర్యగా ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను, మరియు అత్యవసర మందులతో సహా ఒక ANM ను నియమించవలసినదిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారులను కోరడమైనది.

- ➢ అన్ని పరీక్షా కేంద్రాలలో CrPC 144 సెక్షన్‌ను అమలు పరచుటకు మరియు పరీక్షా సమయాలలో కేంద్రాల పరిసర ప్రాంతాలలో Xerox సెంటర్‌లను మూసి వుంచడానికి మరియు పేపర్ లీకేజ్ వదంతులను అరికట్టుటకు తగు చర్యలను తీసుకొనవలసినదిగా జిల్లా కలెక్టర్లను మరియు పోలీసు అధికారులను కోరడము జరిగినది.

## పరీక్ష వ్రాయు అభ్యర్థులు చేయవలసిన మరియు చేయకూడని పనులు.

**<u>చేయవలసిన పనులు</u> :-**

1. అభ్యాసకులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రము ఎక్కడ వున్నది ఒక రోజు ముందుగా వెళ్లి సరిచూసుకొనవలెను.
2. అభ్యాసకులు ప్రతి రోజు హాల్‌టికెట్టుతో పరీక్షా కేంద్రానికి రావాలి. అభ్యాసకులందరినీ ఉదయం 7.30 ని॥ల నుండి పరీక్షా కేంద్రములోనికి వెల్లడానికి అనుమతించబడును. ఖచ్చితముగా ఉదయం 8.00 గంటలకు ముందే తమకు కేటాయించిన స్థానములో కూర్చునవలయును. ఉదయం 8.30 ని॥ల కు, పరీక్ష ప్రారంభమగును. ఉదయం 8.35ని॥ల తరువాత పరీక్షా ప్రారంభమునుండి 5 నిమిషముల తరువాత అభ్యాసకులను ఎట్టి పరిస్థితులలోను పరీక్ష హాల్‌లోనికి అనుమతించరు.
3. అభ్యాసకులు తమకు కేటాయించిన స్థానములోనే కూర్చోవాలి.
4. పరీక్ష వ్రాయుటకు Writing pads ను తీసుకొని పోవాలి.
5. పెన్నులు, పెన్సిళ్ళు, రబ్బర్లు, స్కేలు తమతో తీసుకొని పోవాలి.
6. ఇన్విజిలేటరు తమకు Answer Book కి జతపరచి ఇచ్చిన Printed OMR తమదే అని ధృవీకరించుకొని అభ్యాసకులు పరీక్ష వ్రాయడం మొదలు పెట్టాలి.
7. మ్యాప్, గ్రాఫ్ మరియు బిట్ పేపర్‌లను మెయిన్ ఆన్సర్ షీట్‌కి జత పరచవలయును.
8. Blue లేదా Black Pens మాత్రమే వాడాలి.

చేయకూడని పనులు –

1. సెల్‌ఫోన్లు, క్యాలిక్యులేటర్లు Bluetooth మొదలగు ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాలలోనికి అనుమతించరు.
2. హాల్‌టికెట్ తప్ప వేరే ఏ విధమైన కాగితములు, బుక్స్ మరియు గైడ్స్‌ను వెంట తీసుకొని పోరాదు.
3. ఎట్టి పరిస్థితులలోనూ ఆన్సర్ స్క్రిప్ట్‌లను మరియు బిట్ పేపర్/గ్రాఫ్‌లతో పరీక్షా హాలు దాటి బయటకు తీసుకొని పోరాదు. అట్టి అభ్యాసకులను మాల్ ప్రాక్టిస్‌కు పాల్పడినట్టుగా పరిగణించబడుదురు.
4. **తమ హాల్‌టికెట్ నంబర్లను ఆన్సర్‌షీట్ పైన మరియు బిట్ పేపర్ / గ్రాఫ్‌లలో ఎక్కడా వ్రాయరాదు. అట్టి ఆనర్స్ షీట్‌ను వ్యాల్యు చేయబడవు.**
5. పరీక్ష ముగిసే వరకు అభ్యాసకులు పరీక్షా హాలులోనే ఉండాలి. 11.30 ని॥లకు ముందుగా బయటకువెళ్ళుటకు అనుమతించరబడరు.
6. అభ్యాసకులు పరీక్ష కేంద్రాలకు మొదటి మరియు రెండవ రోజు మాత్రమే ఉదయం 8.35 ని॥లు వరకు, అనుమతించడం జరుగుతుంది.

సంచాలకులు